RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 196 | జులై 01, 2025 | వెల : రూ.3-00




ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

3లో..

# పెద్దల నిర్ణయం
# పేదలకు ఇక్కట్లు

- ఊరుకొలుపునకు జంటకు రూ.2 వేలు
- ఒంటరి మహిళకు రూ.వెయ్యి, కుమారుడుంటే రూ.2 వేలు
- భూములు ఉన్నా, ఉద్యోగం చేస్తున్నా ఇవ్వాల్సిందే..
- భూయజమాని ఇవ్వకుంటే కౌలు రైతే ఇవ్వాలి
- డబ్బులు ఇవ్వకుంటే భూమి దున్నవద్దు
- దామెరకుంటలో గ్రామ పెద్దల తీర్మానం
- ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు, కౌలు రైతులు




**వేద న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా:**

ఊరిపెద్దల నిర్ణయం ఆ గ్రామ పేదలకు ఇక్కట్లు తెచ్చిపెట్టేలా మారింది. సదరు విలేజ్‌లో ఉండే పేదలు, కౌలురైతులు పెద్దలు తీసుకున్న నిర్ణయం మేరకు నడుచుకోకుంటే.. ఆ పెద్దలు తీసుకునే నిర్ణయానికి కట్టుబడే పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల పరిధిలోని దామెరకుంట గ్రామంలో ఊరుకొలుపు వేడుకకు కొంత మంది గ్రామ పెద్దలు అత్యుత్సాహంతో, నియంతలా చేసిన తీర్మానంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ తీర్మానం నిరుపేద, చిన్నరైతులు, కౌలు రైతు కుటుంబాలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేసేలా మారిందని గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**– జంటకు రూ.2 వేల చొప్పున వసూలు**

ఈ నెల 27న చేసిన తీర్మానం లేఖ ప్రకారం.. జిల్లాలోని కాటారం మండలం దామెరకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఊరుకొలుపు పోచమ్మకొలుపు

మిగతా 3వ పేజీలో..





## యూనివర్సిటీ భూములను రక్షించుకుందాం

**– అన్యాక్రాంతమవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడాలని పరిపాలన భవనం ముందు విద్యార్థి సంఘాల ధర్నా**

వేద న్యూస్, హన్మకొండ :

కాకతీయ యూనివర్సిటీకీ చెందిన భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు కేటాయిస్తూ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల బాధ్యులు ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఎ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, బిఆర్ఎస్వి యూనివర్సిటీ ఇంచార్జి జెట్టి రాజేందర్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జయసూర్య, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు, ఎస్ఎస్యు జిల్లా అధ్యక్షులు సాయి లు మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి

మిగతా 2వ పేజీలో..

## మీకో దండం.. పార్టీకో దండం

**– బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా**

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**



బీజేపీ అధికారంలోకి రావాలని మేము కష్టపడి, మా ఫ్యామిలీలను రిస్క్‌లో పెట్టి పని చేస్తున్నాం.. కానీ బీజేపీ అధికారంలోకి రావొద్దని పార్టీలోనే కొందరు పెద్ద మనుషులు జమయ్యారని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆరోపించారు. సోమవారం గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు చెప్పారు. కాగా తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ సోమవారం ఉదయం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని రాజసింగ్ అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేయడం కలకలం రేపింది.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష**

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండలం కేంద్రంలో బస్టాండ్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఇమ్మడి శెట్టి రవీందర్ ఆధ్వర్యంలో శాంతి యుత దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (మాజీ జెడ్పిటిసి) ఎన్నం పెల్లి పాపన్న, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య, సిపిఎం జిల్లా నాయకులు అంకేశ్వరపు ఐలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అరికిల దేవయ్య ,మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, జె ఎ సి రాష్ట్ర కార్యదర్శి దామర కొండ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి

మిగతా 4వ పేజీలో..

## మురుగు నీటి సమస్యను పరిష్కరించండి

**– విద్యార్థులకు తప్పని తిప్పలు**

**వేద న్యూస్, తంగళ్లపల్లి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) వద్ద డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడంతో మురుగు నీరు రోడ్డుపైకి పొంగిపారుతోంది. దీంతో పక్కనే ఉన్న కేంద్రీయ విద్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై మురుగు నీరు చేరి, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రతిరోజూ ఈ రహదారినే నమ్ముకుని స్కూల్‌కు వెళ్లే కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు, తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో సమస్య మరింత ఉధృతంగా మారే అవకాశం

మిగతా 4వ పేజీలో..

## కొండా సురేఖ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**– ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజ్ఞప్తి**

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకోవాలని వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర

మిగతా 3వ పేజీలో..

## సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం

**- అస్తిత్వాన్ని తొక్కాలని చూస్తే ఊరుకోం - నేడంతా డిజిటల్ మయమే - ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్**

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



డిజిటల్ మీడియా అని చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని, నేటి డిజిటల్ కాలంలో.. అన్ని పత్రికలు సోషల్ మీడియా ప్లాట్ ఫాంనే ఆశ్రయిస్తున్నాయని వరంగల్ డిజిటల్ మీడియా ఎడిటర్లు అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్ల సమావేశం వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ పేపర్లకు రాజకీయంగా, ప్రభుత్వ అధికారుల నుంచి రావాల్సిన గుర్తింపుపై చర్చించారు. మనం ఉన్నది ఆశించే స్థాయిలోకాదని, శాసించే స్థాయిలో ఉన్నామన్నారు. అన్ని పత్రికల్లా మనం కూడా ప్రభుత్వ, రాజకీయ, ప్రజల సమస్యలపై కథనాలు ఇస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని పేపర్లు డిజిటల్ వైపే చూస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్ సంఘానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సలహాదారులుగా నేటిధాత్రి ఎడిటర్ కట్ట రాఘవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, ఉపాధ్యక్షులుగా స్పాట్ వాయిస్ ఎడిటర్ చేలిక రాజేంద్రప్రసాద్, అక్షరశక్తి ఎడిటర్ పల్లె రవివం శీమోహన్, ఘంటారావమ్ ఎడిటర్ బొల్లెపల్లి. కిషన్, ప్రధాన కార్యదర్శిగా అక్షరదర్బార్ ఎడిటర్ వేముల రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా జననిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్, మన కలం ఎడిటర్

మిగతా 4వ పేజీలో..

వేద న్యూస్

మంగళవారం, జులై 01, 2025

# గణిపాక కట్టమ్మ మరణం తీరని లోటు

## – కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన గణిపాక కట్టమ్మ వయస్సు 62 ఇటీవల పది రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న 14 డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుమారులను దావీద్ సాల్మన్ కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కట్టమ్మ మరణం తీరని లోటు అన్నారు. మొగిలిచర్ల గ్రామంలో ఆమె జ్ఞాపకాలు చిరకాలం ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌరం రాజు. (హెచ్ వై డి) సౌరం మాణిక్యం, సౌరం అలీబాబు సౌరం జయకర్, సౌరం చిన్ని, సౌరం అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష

**వేద న్యూస్, సిరిసిల్ల రూరల్ :**



తమ్ముడి చేతిలో తగలబడిన అన్న ఇంటి కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి లక్ష్మణ చారి సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు. పూర్తి వివరాల్లోకెళితే తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాల నరసయ్య తన భార్యతో కలిసి నివాసం ఉండేవాడు. అతనికి తన తమ్ముడు మల్లయ్యతో భూవివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కక్ష పెంచుకున్న మల్లయ్య, 2019 జూన్ 12న రాత్రి 11 గంటల సమయంలో నరసయ్య ఇంటికి నిప్పంటించాడు. ఈ ఘటనపై నరసయ్య తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శేఖర్ కేసు నమోదు చేసి మల్లయ్యను రిమాండ్‌కు తరలించారు. అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీ ప్రసాద్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్పై నాయుడు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్లు నవీన్, రాజేందర్ లు ఎనిమిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. సాక్ష్యాలను పరిశీలించిన జడ్జి నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు.

# అర్జీలను పరిష్కరించాలి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ బాధ్యతల స్వీకరణ

## – జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్‌గా కే లక్ష్మీనారాయణ

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట రూరల్ సీఐగా కే.లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, యువత ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ‘ప్రైవేటు’లో పేరెంట్స్‌ను ఫీజుల పేరిట దోపిడీ

## – సదరు స్కూల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి – బీజేవైఎం అధికార ప్రతినిధి గణేశ్

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి గణేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ విద్యను పూర్తిగా వ్యాపారంగా చేసి.. బుక్స్ యూనిఫార్మ్, ఇతర సామగ్రి తాము అనుకున్నట్టుగానే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. బుక్ స్టాల్స్ తో.. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు కుమ్మక్కయ్యాయని విమర్శించారు. ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల విషయంలో సైతం అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని వెల్లడించారు. ఈ విషయాలన్నింటిపై విద్యాశాఖ జిల్లా అధికారులకు తెలియజేసి, విద్యార్థులు తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులు పాలు చేయకుండా యాజమాన్యాలపై తగువిధంగా అధికారులు స్పందించాలని విన్నవించనున్నట్టు స్పష్టం చేశారు. విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లాభార్జనే ధ్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరిట.. ముక్కు పిండి మరి డబ్బులు వసూలు చేస్తున్న “ప్రైవేట్” స్కూల్స్ యాజమాన్యాలకు కొమ్ముగాసే విధంగా అధికారుల తీరు ఉండకూడదని, అలా ఉన్న వారిపై జిల్లా స్థాయి ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యా శాఖను రాష్ట్ర ముఖ్యమంత్రి



నిర్వహిస్తున్నప్పటికీ.. రాష్ట్రంలో ఆ మేరకు సదరు శాఖలో మార్పులు ఏవి కనిపించడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ కంకణబద్ధులు రేణుక శివ





## – హస్తం పార్టీ బలోపేతానికి పూదరి వారి కృషి – కష్టకాలంలోనూ ‘చేతి’ని వీడని నేతలు

**వేద న్యూస్, జమ్మికుంట:**

విలువలకు తిలోదకాలు ఇచ్చి, పూటకో మాట.. రోజుకో పార్టీలో కొందరు నాయకులు చేరుతున్నారు. తమ స్వార్థ ప్రయోజనాలు, పదవుల కోసం పార్టీ కండువాలను చొక్కాలను మార్చుకున్నంత సులువుగా మార్చేసుకుంటున్నారు. అధికారమే పరమావధిగా వివిధ పార్టీల్లోకి జంప్ అవుతూ..అసలు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియక ప్రజలనే తికమక పెట్టే పరిస్థితులు ఉన్నాయి. ఈ కోవకు చెందిన వారిగా కాకుండా ఒకే పార్టీని నమ్ముకుని పార్టీ కార్యకర్తలుగా ఉంటూ.. జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో కాంగ్రెస్ కంకణబద్ధులుగా వారు పేరు గాంచారు. తాము నమ్మిన పార్టీ జెండాను భుజాన మోస్తూ..కార్యకర్తలకు భరోసానిస్తూ పార్టీ కోసం ముందుకు సాగుతున్నారు. వారే జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్.

**– కాంగ్రెస్ వాదులు పూదరి దంపతులు**

పూదరి రేణుక శివకుమార్‌ల పేరు వింటే చాలు..వారు కాంగ్రెస్ పార్టీకి కంకణబద్ధులు అని ముక్తకంఠంతో కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల వర్గాలు, జమ్మికుంట మండల పరిధిలోని ప్రజానీకం చెబుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యర్థుల నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తలవంచకుండా క్రియాశీలకంగా వ్యవహరిస్తూ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులుగా నిత్యం జనంలో



ఉంటున్నారు. హోరాహోరీగా సాగిన హుజూరాబాద్ ఉప ఎన్నికలో, సాధారణ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో డబ్బులు, పదవులు వేటికీ తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి..ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నారు.

**– అధిష్టాన ఆదేశాలు అమలు చేస్తూ..**

కాంగ్రెస్ పార్టీ పక్షాన అనేక కార్యక్రమాలు అధిష్టాన ఆదేశాల మేరకు తూ.చ. తప్పకుండా నిర్వహించారు., నిర్వహిస్తున్నారు. మూడు రంగుల జెండా పార్టీ వాదిగా.. కార్యకర్తలకు తోచినంతలో ఆపన్న హస్తం అందిస్తూ..ముందుకు సాగుతున్నారు. జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ప్రస్తుతం పార్టీకి పూదరి రేణుక సేవలందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ తదితర అగ్రశ్రేణి నాయకులతో పూదరి దంపతులకు సత్సంబంధాలున్నాయి.

**– హస్తం పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ**

పదవులతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పూదరి రేణుక శివ పని చేస్తుంటారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. పీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు ఏ స్థాయిలో కార్యక్రమాలకు పిలుపునిచ్చినా వాటిని తూ.చ. తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేశారు. పార్టీనే అంటిపెట్టుకుని అంకితభావంతో పనిచేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో మనోధైర్యం నింపి.. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా తమ వంతు కృషి చేశారు. ఇప్పటికీ పార్టీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేయడంలో ముందుంటారని చెప్పొచ్చు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీని గెలిపించేందుకు నిబద్ధ కార్యకర్తలుగా పని చేస్తామని పూదరి రేణుక శివకుమార్ దంపతులు పేర్కొంటున్నారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

**వేద న్యూస్, హన్మకొండ :**

ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలలో నాలుగవ స్తంభం లాంటి జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అన్నా రు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే అమలు చేయడం వల్ల దాడులను నివారించవచ్చునని సూచించారు. ప్రభుత్వం ఎప్పటి కప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, చానల్స్ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎం ప్యానల్ ఎంపానెల్ మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం




కాకుండా తమ వ్యక్తి గత ప్రయోజనాలకే పరిమితమ య్యాయని ఆయన విమర్శించారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హన్మకొండ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ముత్తోజు రాము, ప్రధాన కార్యదర్శిగా దొరి హరికృష్ణ , కోశాధికారిగా గణపనేని చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా పబ్బు రాజ్ కుమార్, ఆర్.అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు దాడి బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంద సదానందం, బెల్లంపల్లి చరణ్,ఈసీ మెంబర్లుగా గోక శ్రవణ్, పొన్నాల సురేష్ లు ఎన్నికయ్యారు.

# ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

## - భయాందోళనలో ప్రజలు
## - సంబంధిత శాఖ వారు స్పందించాలని రిక్వెస్టు

**వేద న్యూస్, జమ్మికుంట:**

విద్యుత్ అధికారుల మరింత నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదం పొంచి ఉన్నదని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమై వానలు.. కురుస్తున్న వేళ..కరెంటు తీగలు యమపాశాలుగా మారే చాన్స్ ఉందని భయపడుతున్నారు. పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లకు తీగలు అల్లుకుని ఉండటంతో పాటు.. ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న ప్రదేశంలో తీగలు అలుముకుని ఉన్నాయి. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


పాపక్కపల్లిలో.. చెట్ల పొదల్లో ట్రాన్స్‌ఫార్మర్


ఇల్లందకుంట మండలకేంద్రంలో ఓ ఇంటి ఆవరణలో చెట్లను ఆనుకుని విద్యుత్ తీగలు

# కొండా సురేఖ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 2023 తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికలలో ఎన్నికల నియమాలుకి విరుద్ధంగా రూ.70 కోట్లు ఖర్చు చేసి తన సతీమణి కొండా సురేఖను గెలిపించానని భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ కొండా సురేఖ శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు.

2023 ఎన్నికల అఫిడవిట్లో తన పేరు మీద ఒక ఎకరం, తన భర్త కొండా మురళి పేరున 13.31 ఎకరాలు ఉన్నాయని వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పొందుపరిచారని, కొండా మురళి 2025జూన్ 28న ఆదివారం వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడినప్పుడు ప్రస్తుతం తనకు 500 ఎకరాల భూమి ఉందని 16 ఎకరాలమ్మి రూ.70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని గుర్తు చేశారు. కొండా మురళి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు సమర్పిస్తానని పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి కొండా సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామన్నారు. అడ్డదారిలో వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండా సురేఖ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పెద్దల నిర్ణయం.. పేదలకు ఇక్కట్లు

మొదటి పేజీ తరువాయి


కొలవడానికి గ్రామ పెద్దలు, ప్రజలు అందరు కలిసి నిర్ణయించినట్టుగా తీర్మానం చేశారు. ఈ కొలుపు దామెరకుంట గ్రామ ప్రజలు ఒక జతకు(జంటకు) రూ.2 వేలు చొప్పున చందాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఊర్లో భుములు ఉండి బయట ఉన్న రైతులకు, ఉద్యోగము చెస్తున్న వారు కూడా ఒక జతకు రూ.2 వేలు చెల్లించాలని నిర్ణయించారు. ఊర్లో ఉన్నవారు మాత్రమే ఇస్తే కొలుపు ఖర్చులు సరిపోనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పెద్దలు తీర్మానించారు. దాదాపు రూ.12 లక్షల ఖర్చు అవుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు తీర్మానంలో పేర్కొన్నారు.

**– తీర్మానాన్ని వ్యతిరేకిస్తే చర్యలు**

ఒక వేల భూమి యజమాని ఇవ్వనియెడల కౌలు రైతు ఆ డబ్బులు ఖచ్చితంగా ఇచ్చేలా తీర్మానం చేశారు. వారు కూడా ఇవ్వకుంటే ఆ భూములు దున్నకూడదని, ట్రాక్టర్లు ఆ పొలాలను దున్నకూడదని పేర్కొన్నారు. ఒంటరి మహిళకు రూ.1,000 ఇవ్వాలని, ఒంటరి మహిళకు కొడుకు ఉన్నచో రూ.2 వేలు ఇవ్వాలని స్పష్టం చేశారు. కాగా, ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తే గ్రామ పెద్దలు తీసుకునే నిర్ణయానికి శిరసావహించాలని, 20 మంది గ్రామ పెద్దలు సంతకాలు చేసి తీర్మానించారు.

**– మథనపడుతున్న గ్రామస్తులు**

ఈ తీర్మానంతో నిరుపేద, చిన్న, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దైవ కార్యానికి ప్రజల ఆర్థిక స్థోమతను బట్టి వారు ఇచ్చేదాన్ని బట్టి చందాలు వసూలు చేయాలని.., ఇచ్చినంత తీసుకోకుండా వారు చెప్పినంత ఖచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయడాన్ని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపెద్దలు నియంతృత్వంగా వ్యవహరిస్తూ.. ఎక్కడా లేని విధంగా ఖచ్చితంగా రూ.2 వేలు ఇవ్వాలని తీర్మానం చేయడం ఏమిటని గ్రామస్తులు మథనపడుతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి గ్రామంలో నిరుపేదలను బహిష్కరించేందుకు చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని కోరుతున్నారు.



## సీతానగరం బ్రిడ్జిని
# వేగంగా నిర్మించాలి



**వేద న్యూస్, పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి :**

సీతానగరం బ్రిడ్జి ని వేగముగా నిర్మించి ప్రజా రవాణాను అందుబాటులో తేవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. నిర్మాణం లో ఉన్న సీతానగరం బ్రిడ్జి ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స మోహన్ రావు తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతానగరం గ్రామం వద్ద ఉన్న సువర్ణముఖి నది పై బ్రిడ్జి నిర్మించాలని ప్రజల చాలా కాలం నుండి డిమాండ్ చేశారు. ఎప్పుడో స్వతంత్ర పోరాట రోజులలో నిర్మించడం వలన, ఒరిస్సా మరియు ఇతర రాష్ట్రాల నుండి విపరీతంగా వాహనాలు రాకపోకలు వలన బ్రిడ్జ్ శక్తి సన్నగిల్లటం జరిగింది. బ్రిడ్జ్ వెడల్పు తక్కువగా ఉండడం బ్రిడ్జ్ ఉయ్యాలలాగ ఊగుతుండడం జరుగుతుంది. వాహనాలు రాకపోకలు గంటల తరబడి ట్రాఫిక్ నిలబడడం జరుగుతుంది. కొత్త గా బ్రిడ్జ్ నిర్మాణం చేస్తున్నా బ్రిడ్జ్ పనులు నత్తనడక కొనసాగుతున్నాయని అభిప్రాయ పడ్డారు. వాహన దారులు, ప్రజల ఇబ్బందులు పరిగణలోకి తీసుకొని బ్రిడ్జ్ ని త్వరత్వరగా పూర్తి చేసి ప్రజా రవాణాకు ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు.

# కమలదళ సైనికుడు శ్రీకాంత్

## - క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి - బీజేపీ మండల అధ్యక్షుడిగా ప్రజల్లోకి..

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆయన అనుక్షణం పరితపిస్తున్నారు. కమల దళం సైనికుడిగా, కాషాయ పార్టీ మండల దళపతిగా ప్రజల్లోకి వెళు తున్నారు. కార్యకర్తగా మొదలైన ఆయన ప్రస్థానం.. జాతీయ పార్టీలో మండల అధ్యక్షుడి వరకు చేరగా, తనను ముందుకు నడిపించి పార్టీలో స్థానం కల్పించిన పెద్దల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అతను సాయశక్తులా.. శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని చెప్పొచ్చు.. ఇంతకీ ఆయనెవరంటే.. బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.



**– సేవా కార్యక్రమాలలోనూ ముందంజ**

ఎల్కతుర్తి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన గట్టమ్మ-సమ్మయ్య దంపతుల తనయుడైన శ్రీకాంత్ యాదవ్.. ఉన్నత విద్యావంతుడు. ఎంబీఏ చదివిన శ్రీకాంత్.. మొదటి నుంచి రాజకీయం పట్ల ఆసక్తి కలిగి ఉన్నారు. 2018లో బీజేపీ గ్రామ కార్యకర్తగా మొదలైన ఆయన.. ఆ తర్వాత పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అలా పార్టీలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వచ్చారు. 2022లో హనుమకొండ జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియామకయ్యారు. అనంతరం పార్టీ జిల్లా కార్యక్రమాలలో అన్నింటిలో చురుకుగా పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టడంలోనూ ముందున్నారు. 2023లో ఎల్కతుర్తి మండల బీజేవైఎం అధ్యక్షులుగా నియమితులయ్యారు. దేశభక్తి, జాతీయ భావాలు మెండుగా కలిగిన శ్రీకాంత్.. మండల పరిధిలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు సైతం అండగా నిలిచేందుకు ముందుంటున్నారు. పార్లమెంటు (లోక్‌సభ) ఎన్నికలలో తన సొంతూరులో బీజేపీ అభ్యర్థికి అత్యధికంగా 720 ఓట్లు పోల్ అయ్యేందుకు తన వంతు కృషి చేశారు. 2024లో జాతీయ బీసీ యువజన సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్.. ఆ బాధ్యతలనూ నిర్వర్తిస్తున్నారు.

**– కార్యకర్తకు దక్కిన చాన్స్**

2025లో జనవరి 9న బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా నియమితులైన శ్రీకాంత్..నాటి నుంచి మండల పరిధిలో పార్టీ కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. ప్రజలకు ఆపద వచ్చిన ప్రతి సందర్భంలో బీజేపీ జెండా పట్టుకుని అండగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. పలు కార్యక్రమాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చేపడుతున్నారు. ప్రజల ఆదరాభిమానాలను నిండుగా, మెండుగా చూరగొనేందుకు సంకల్పంతో ప్రయత్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేస్తూనే.. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవకతవకలపై ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో మండలంలో బీజేపీ మార్క్ చూపించేందుకు పార్టీ శ్రేణులతో కలిసి కృషి చేశారు. ఈ క్రమంలోనే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులతో మండల పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు సైతం శ్రీకాంత్ సాధించగలగడం విశేషం. రూ.55 లక్షల విలువైన సిమెంట్ రోడ్లు, 4 బోర్లు, 1 హై మాక్స్ లైట్, తిమ్మాపూర్ గ్రామానికి 800 ఫీట్ల గ్రానెట్‌ను ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తీసుకొచ్చి.. అభివృద్ధిలోనూ మార్క్ చూపించే ప్రయత్నం చేశారు.



**– క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం**

బీజేపీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేయడమే తన లక్ష్యమని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ వెల్లడించారు. చిన్ననాటి నుంచి తనకు ఇష్టమైన నాయకులు పీఎం మోడీ, బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు, వరంగల్ పశ్చిమ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రావు పద్మ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని పేర్కొన్నారు. రాబోయే 'స్థానిక' ఎన్నికలలో కనీసంగా 10 మంది సర్పంచులు, 10 మంది ఎంపీటీసీలను గెలిపించుకోవడమే తన టార్గెట్ అని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్‌ను గెలిపించుకుంటామని, మండల పరిధిలో బీజేపీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. తన రాజకీయ గురువు రావు పద్మ రెడ్డి అని శ్రీకాంత్ వెల్లడించారు. పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు అందరి సహకారంతో మరింత ముందుకెళ్తానని చెప్పారు.



### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**వేద న్యూస్,పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి :**

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మంగళగిరిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, టిడిపి సీనియర్ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, పార్టీ అధినేత చంద్ర బాబు మార్గనిర్దేశకత్వాన్ని, ఆలోచనలను వారితో పంచుకున్నారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు కలుగుతున్న లాభాలను ప్రచారం చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

వేద న్యూస్

మంగళవారం, జులై 01, 2025

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడి శెట్టి గణేష్, ఉపాధ్యక్షులు గిద్దమారి సురేష్, పల్లెబోయిన సారయ్య, గిద్దమారి రామన్న పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షాన ఈ ఉద్యమాన్ని ఉవ్వెత్తున కొనసాగిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి అడుగు స్థలము,జార?ండ్ రాష్ట్రతరహాలో ఇస్తున్నటువంటి 25 వేల పెన్షన్, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 100 కోట్లతో నిధులు కేటాయింపు, రాజీవ్ యువ వికాసం పథకంలో 20శాతం ఉద్యమకారులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎండి రఫీ, రాజ్ మహమ్మద్, మదర్ సాహెబ్ ,మండల కోశాధికారి కానుగుల నాగరాజు, మండల నాయకులు మండల గౌరవ సభ్యులు నరసింహ రాములు, గంట శ్యాంసుందర్ రెడ్డి ,తుమ్మ ప్రభాకర్, మేకల శ్రీనివాస్, మామునూరి రాజన్న ,మారపల్లి సదానందం, అడప ప్రభాకర్ ,కోడెపాక బాబు ,శాయంపేట టౌన్ ప్రెసిడెంట్ రంగు మహేందర్, జోగి రెడ్డి ,దూదిపాల రాజిరెడ్డి ,చిందం ప్రభాకర్ ,అరికెల్ల వీరయ్య ,కర్రు ఆదిరెడ్డి ,జాలిగపు అశోక్, ఎలమంచి సలేందర్ రెడ్డి ,తుడుం వెంకటేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, వనం దేవరాజు, నరహరిశెట్టి రామకృష్ణ ,రాయరాకుల మొగిలి బాసాని నవీన్, కోడిమల సంతోష్ ,ఓరుగంటి గోపాల్ రెడ్డి పురాణం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం

మొదటి పేజీ తరువాయి

సుంకరనేని నర్సయ్య, అక్షర సవాల్ ఎడిటర్ బాదవత్ బాలాజీ నాయక్, సంస్కృతిక కార్యదర్శిగా ఎడిటర్ యాంసాని శ్రీనివాస్, ట్రెజరరీగా కౌడగాని మోహన్ రావు, మీడియా ఇన్ చార్జ్ గా స్పాట్ వాయిస్ నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా రావుల రాజేశం, లింగబత్తిని కృష్ణ, సంపతి ప్రభాకర్ రావు, దాసరి మధు సూదన్, వక్కల వెంకటస్వామి, చల్లా రాజిరెడ్డి, కోల జనార్ధన్, కే. కిరణ్, పెంచాల రాజును ఎన్నుకున్నారు.

# యూనివర్సిటీ భూములను రక్షించుకుందాం

మొదటి పేజీ తరువాయి

యఁూనివర్సిటీ భూములను కేటాయించడానికి పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, యూనివర్సిటీ అధికారులను వారు డిమాండ్ చేసారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలనీ, గతంలో అన్యక్రతానికి గురైన యూనివర్సిటీ భూములను తిరిగి స్వాదినపర్చుకోని, హద్దులు నిర్ణయించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నీ ఏర్పాటు చెయ్యడం ఆహ్వానించ దగ్గ విషయమే కానీ, దానికీ యూనివర్సిటీ భూములను కేటాయించడం వలన యూనివర్సిటీకీ భవిష్యత్తులో కొత్త నిర్మాణాలు చేపట్టడానికి భూమి కొరత ఏర్పడి నూతన భవనాల నిర్మాణానీకి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేసారు. గతంలో కబ్జాలకు గురైన యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకుని యూనివర్సిటీకి అప్పచెప్పవలసిన యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వ అధికారులు ఆ విధంగా కృషి చేయకుండా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీను యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఈనెల 17వ తేదీన యూనివర్సిటీ భూములను ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఆమోదించిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములను పరిరక్షించాలనీ, లేని యెడల విద్యార్థి సంఘాలు, విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. అలాగే ఈ ధర్నా కార్యక్రమంలో ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అజయ్, బిఆర్ఎస్వి నాయకులు పస్తం అనిల్, కొత్తూరు రోహిత్, పాలబోయిన రాజు, జువాజీ, శ్రీజిత్ లు మాట్లాడిన తదనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి కట్ల రాజేందర్ కి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ ధర్నానీ విజయవంతం చేశారు.

# నూతన సీఐకి సన్మానం

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన కే.లక్ష్మీనారాయణను కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి.. శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజల అధికారిగా చక్కటి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేశ్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**



వర్షాకాలంలో వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉండే పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత సోమవారం జిల్లాలోని ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల సందర్భంగా జ్వరాలు, డిహైడ్రేషన్, ఇతర మౌశమిక వ్యాధుల చికిత్సకు అవసరమైన సెలైన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టాబ్లెట్లు తదితర ఔషధాల నిల్వలను పరిశీలించారు. సరిపడా ఔషధాల నిల్వలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులైన డాక్టర్ అంజలి, నహీం పాల్గొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

**వేద న్యూస్, కాజీపేట :**

హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం, కాజీపేట పట్టణం 63వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారంగానే పూర్తి చేస్తున్నారని, ఇంద్రమ్మ ఇల్లు పథకం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట ఇచ్చారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, మాజీ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుంటి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆరూరి సాంబయ్య, భరత్, ఆసిఫ్, పోగుల రాకేష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రొడ్డ కుమారస్వామి సేవలు మరువలేనివని కొనియాడారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యకుడు, జమేదార్ రొడ్డ కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సన్మానించారు. రొడ్డ కుమారస్వామి రెవెన్యూ శాఖలో దాదాపు 32 ఏండ్లు సేవలు అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఫిబ్రవరి 2021 బదిలీపై వచ్చి, జమేదార్ గా సేవలు అందిస్తున్నారు. అనంతరం వారిని మెమెంటో, శాలువాలతో సన్మానించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, డిఆర్డిఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 4 సంవత్సరాల తరువాత తెరుచుకున్న పాఠశాల

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలో గత నాలుగు సంవత్సరాల నుండి మూతబడిన గొల్లపల్లి గ్రామంలో నీ ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాల అవసరాన్ని గుర్తించి, గ్రామస్తుల అభ్యర్థన మేరకు మండల విద్యాధికారి తక్షణం స్పందించి ప్రత్యేక చొరవ చూపడం ద్వారా పాఠశాల తిరిగి తెరుచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి, ఎమ్ పి ఇ ఓ రంజిత్, ఏ ఎస్ ఓ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రమేష్ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఏంపిఈఓ రంజిత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బతికించే ప్రయత్నం చెయ్యడం అభినందనీయం అనీ ప్రశంశించారు. విద్యే ప్రగతికి సోపానమని ఏఎస్ ఓ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఆర్ ఐ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అందరు ప్రభుత్వ బడులకు పంపించాలని అన్నారు. మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి మాట్లాడుతూ పాఠశాల నిలదొక్కుకునే విధంగా అధికారులతో మాట్లాడి సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వారు అన్నారు.గ్రామస్తులకు హామీ ఇవ్వడం గ్రామస్తుల తొ మాట్లాడుతూ తమ పిల్లలను తప్పక ప్రభుత్వ బడికే పంపాలని అన్నారు. అలాగే పిల్లలతో సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఘనంగా పొనగంటి సంపత్ బర్త్ డే

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బర్త్ డే సందర్భంగా పొనగంటి సంపత్ కుమార్.. పీఎస్కే ఫౌండేషన్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు పొనగంటి రాము మాట్లాడుతూ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా పీఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని, పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్టు వెల్లడించారు. స్థానిక శివాలయంలో పొనగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పొనగంటి కొమురయ్య, పొనగంటి సురేష్ (జెమిని), కాసర్ల సతీష్, పొనగంటి మధు, రాకేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట** : ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో సోమవారం పోలీసులు తనిఖీలు చేశారు.ఎస్సై కే. రాహుల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి వారి వాహన పత్రాలు, లైసెన్స్, హెల్మెట్ వాడకంపై పరిశీలన చేపట్టారు. తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అవసరమైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం తప్పనిసరి అని మండల ప్రజలకు సూచించారు.పౌరుల భద్రతకే తనిఖీలు చేపడుతున్నామని ఎస్సై కే. రాహుల్ రెడ్డి తెలిపారు.

# మురుగు నీటి సమస్యను పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి



ఉందని, దీనివల్ల విద్యార్థులకు చర్మ వ్యాధులు, వైరల్ ఫీవర్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితిని తక్షణమే గమనించి సంబంధిత శాఖలు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కేవలం డ్రైనేజ్ పునరుద్ధరణే కాకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073